**కథానిక :**

# ‘దూరపు కొండలు’

నడుస్తున్నది పార్వతి
వెంబడిస్తున్నాడు శ్రీపతి

గెటుదాటారు. మట్టి రోడ్డు ఎక్కారు గెటు ప్రక్కనోమాటు సుబ్బారావు విచిత్రంగా నక్కినిక్కి చూశాడు గాని శ్రీపతి అడ్డుగావుండ డంవల్ల పార్వతి కనిపించలేదు.

రోడ్డు ప్రక్క అమ్మలక్కలు దిగ్భ్రమచెంది పోయారు. స్తంభించారు. ముక్కుమీద వేళ్ళు పెట్టుకొన్నారు, మెటికలు విరుచుకున్నారు. బుగ్గలు నొక్కుకున్నారు. మూతి ముడుచు కొన్నారు.—ఇంతకీ ఏమిటంటే ఏమిచేయాలో అంతా చేసి పాతేశారు.

‘దీని జిమ్మడ’ అందొక పూర్వసువాసిని.
‘ఎంత వయ్యారం’ అందొక విలాసిని.
‘ఇంత ధైర్యమా?’ అందొక ప్రౌఢ.
‘ఓమ్మో’ అందొక ముగ్ధ గృహిణి.

మధుర మనోజ్ఞ రాగవీక్షణాలతో అవలోకిం చింది ఒక అనాఘ్రాణితపుష్పం.

‘నాటునైతే ఫరవాలేదుగాని, ఏమిటమ్మా యీ చోద్యం! మాకాలంలో మేమిలా చేశామా? చూశామా?’ గతస్మృతులు నెమరువేసుకుంది ఒకావిడ.

‘ఇంతకీ అతగాడెవరో తెలియకుండా ఏమి మాటలమ్మా’ అందొక పిల్లతల్లి.

పరిసరాలు పరికించింది పార్వతి.
నిశితంగా గమనించాడు శ్రీపతి
ఆమె ముఖంలో అలక్ష్యమైన దరహాసం
అతని ముఖంలో ఒకరకమైన ధీమా.

నెమ్మదిగా నడుస్తున్నారు. లంబాడీ యిళ్ళు దాటిపోబోతున్నారు.

లంబాడి ‘అనిమి’ బాణంలా వచ్చింది. ఆ జంటను చూసి మొలక నవ్వు చిలికించింది. ముచ్చటైన పలువరస పువ్వుల్లాగా మెరిశాయి. పార్వతి కళ్ళలోకి సునిశితంగా చూసింది. పార్వతి పెళ్ళికూతురులాగా సిగ్గుపడింది. అనిమి పిల్ల తెమ్మెరలాగా తప్పుకొన్నది.

నవ్వుకొంటూ నడుస్తున్నారు.

తుంగభద్ర కాలువ వంతెన దాటారు. తుంగ భద్రకాలువ జలజల మంటూ ఉషారుగా ప్రవహి స్తోంది. గులకరాళ్ళు అక్కడక్కడ కనబడుతు న్నాయి. చిరుకెరటాల ఉయ్యాల లూగుతున్న చిరుచేపలు తే యెండకు తళతళ మెరుస్తు న్నాయి.

పార్వతి పెదవి విప్పకుండా నవ్వింది.

ఆమె కళ్ళలోకిచూసి నవ్వాడు. శ్రీపతి కి ప్రదేశం క్రొత్తగావుంది.

నిమ్మతోటల నడుమ పూరెమ్మలావుంది పా ర్వ తి.

వనదేవత సఖియలా వుంది పార్వతి.

తుమ్మపూల వాసన మత్తెకిస్తున్నది. గోరు వంకల పలుకులు క్రొత్తగావున్నాయి. కంచెల మీద దొండపువ్వులు చిరుగాలికి నవ్వుతున్నాయి. నెమ్మదిగా నడుస్తున్నారు.

ముందు పా ర్వ తి
వెనక శ్రీ ప తి.

తోటలు దాటారు. కనుచూపు మేర వరి పొలాలు కనబడుతున్నాయి. వారిహృదయాల్లో

## ‘ఖా ను’

తృప్తి తొణికిసలాడింది. కన్నుల్లో కాంతి వంత పాడింది. సాయంత్రపు చల్లని గాలికి పచ్చనిపైరు వంతసొగసులు వెదజల్లుతోంది. పచ్చని పొలాల్లో యెగురుతున్న తెల్లని కొంగల దృశ్యం మనోజ్ఞం గావుంది. పచ్చని పొలాల్లో నడుస్తున్న పార్వతి అచ్చరలావుంది.

ఎదురుగా చిగురు మామిడిచెట్లు. ఎత్తయిన చింతచెట్లు. పచ్చని గానుగ చెట్లు కనబడుతు న్నాయి. ఆ ప్రదేశంఅంతా గుబురుగావుంది దానిక్రింద కుర్రకారు గుమిగూడారు. పార్వతి ధైర్యం చలించింది. అడుగులు తడబడుతున్నాయి శ్రీపతి ప్రదేశం అంతా కలయజూస్తూ నడు స్తున్నాడు. చెట్ల దగ్గరకు వచ్చాయి.

‘ఎవరావస్తున్న పిట్ట’ అని చూస్తున్న నలు గురి ముఖాలు వివర్ణమైనాయి. కళ్ళు అప్పగించి చూస్తున్నారు. వాళ్ళ హృదయాల్లో ఆశలు కళ్ళల్లోనుండి అదృశ్యమైనాయి. శ్రీపతి కోర చూపులతో పరామర్శించాడు. పార్వతిని నమిలి మింగేటట్లు చూశారు.

ఆ నలుగురు ఈవిధంగా అనుకొన్నారు.:

‘అరే! పంతులు కొంప మునిగి పోయిందిరా. ఖూనిఫైడ్ అయిందిరా మనపని. ఇంతమోస మని అనుకోలేకపోయాం సంవత్సరానికి సరి పొయ్యే టాయిలెట్టుసెట్టు ప్రెజెంటుచేశానా? న్యూగా రిలీజైన పిక్చరుకు మొదటి రోజు ఫస్టు షోకు రిజర్వుడ్‌కు తీసుకువెళ్లానా? కాని ఏం లాభం? నాతో మనస్సువిప్పి ఒకనాడు— ఒక గంట కూడా—మాట్లాడలేదు సరిగా. ఏమిటో మనిషి ఒకలాగవుండేది. మనిషి అర్థం అయ్యేది కాదు. ఇప్పుడు యిలా చేసింది. ’ పళ్ళు పటపట నమిలాడు వెంకటేశ్వర్లు.

‘నోరుముయ్యరా పక్షి! కోతలూ నువ్వూనూ! మూడు సంవత్సరాల ఆరునెలలు— ఇంకా నిచ్చితంగా చెప్పాలంటే మూడు సంవత్సరాల ఆరు నెలల పదిహేను రోజుల పన్నెండు గంటల, ౹౦ నిమిషాలు చదువు సున్నాపెట్టి బాడీగార్డు లాగా అక్కడకు, ఇక్కడకు తిరిగా... అయితే ఒక్కసారికూడా సరిగా మాట్లాడలేదు. ఎప్పుడైనా ఆమె చిరునవ్వు ప్రసరించక పోతుందా అనే ఆశతో యిన్నాళ్ళు ఓపికపట్టాను. చివరకు యిలా జరిగింది.’ విషాదంగా వాపోయాడు పంతులు. ‘ఒరే! అబ్బాయిలూ! నామాటకూడా వినండి. నా సంగతి మీకు పూర్తిగా తెలియదు. అవసరంవచ్చింది గనుక చెప్పుతున్నాను. నేను యీ పార్వతిని అమోఘంగా ప్రేమించాననే చెప్పాలి. పెద్దవాళ్ళు పెళ్ళిచేస్తాం అంటే ‘న కొద్దు’ అన్నాను ప్రస్తుతానికి. ఎందుకు? ఈమె చిరునవ్వు కోసం— ఈమె సాహచర్యం కోసం— అయితే చివరికి మిగిలింది నేనుతను కోవడమే. అంతే! ఇప్పుడొక చిన్నసంగతి జ్ఞాపక నికివస్తున్నది. మహానుభావులు చాలామంది జంతు పులిమీద, చెట్లమీద మట్టిమీద, గడ్డిమీద రీసెర్చి చేసి డాక్టరేట్ డిగ్రీలు తీసుకొన్నారు. ఈ ఆడవాళ్ళ మనస్తత్వంమీద యెందుకు రీసెర్చి చెయ్యరో అర్థం కావడంలేదు. ఆడవాళ్ళమనసు అగాధం. అనంతం. అంతా ఎందుకు? చివరకు ఆ పరమాత్ముడు... దేముడు అంటారే ఆయన కూడా ఆడవాళ్ల చేతిలో ఐదు అయ్యాడనే చెప్పాలి. మనం మానవులం ఏం చేయగలం? రేపు వేసవిలో నాపెళ్లి. మీరంతా రండి.’ అన్నాడు ధనరాజు.

‘సరే నామాటకూడా వినండి. నేను అంటే వెంకట్రావును పార్వతి ఫోటో దగ్గర వుంచుకొని అహోరాత్రాలు తపస్సు లాంటిది చేశాను. ఎవరైనా పార్వతివైపుచూస్తే నాపంచ ప్రాణాలు విలవిలలాడేవి. ఈ పార్వతికోసం— ‘సరస్వతి’ని త్యజించాను. మీకన్న అధికంగా ప్రేమించాను అని అనుకొంటున్నాను. ఆకాశంలో చందమామలాగా ఆశపెట్టి మసకొంప ముంచింది. ఇకనుండైనా ఆడవాళ్ళతో జాగ్రత్తగా వుండండి. ఇంతకీ పార్వతిని వెంబడిస్తున్న పుణ్య పురుషుడెవడో తెలియలేదుగదా? ఏమి దర్జాగా నడుస్తున్నాడురా పక్షి! ఊ.... లేవండిరా’ అన్నాడు లేస్తూ.

అప్పటికి పార్వతి, శ్రీపతి కనుచూపుమేర ప్రదేశం దాటిపోయారు.

నలుగురు యోధులు విచారంతాంటిదన్ని అభినయిస్తూ యింటిదారి పట్టారు. ఇంతకు అసలు సంగతి :

ఆ నలుగురితో పార్వతి పలుసార్లు ప్రేమ ర్శించక పోయినట్లైతే ఎన్నో అవాంతరాలువచ్చేవి. ఆ విషయం అర్థంచేసుకొన్న పార్వతి, ఈ విషయం అర్థంచేసుకోలేదు. నలుగురమును,స్తోత్స్వల్ని పరిశీలింపలేకపోయారు.

అయితే పార్వతి మెడలోని పసుపుత్రాడు చూడకుండా లోకం ఎలా అనుకొంటేమాత్రం ఆమెసొమ్మేం పోయింది.